## 2.ప్రాచీన భారతీయ నాగరికతలు సంస్కృతులు

### బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు

1. సింధులోయ నాగరికత గల మరో పేరు ఏమిటి?
   1. **హరప్పా నాగరికత** 2. వైదిక నాగరికత 3. మౌర్య నాగరికత 4. గుప్త నాగరికత
2. హరప్పా నాగరికతలో ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులు ఏమిటి?
   1. **గోధుమలు మరియు బార్లీ** 2. ఆవాలు 3. నువ్వులు 4. మొక్కజొన్న
3. ఋగ్వేద కాలంలో ప్రధాన దేవతగా ఎవరిని పరిగణించారు.
   1. అగ్ని **2. ఇంద్ర** 3. వరుణ 4. విష్ణు
4. యజుర్వేదం ప్రధానంగా ఏ విషయాన్ని చర్చిస్తుంది.
   1. స్తోత్రాలు మరియు ప్రార్థనలు 2. **యజ్ఞాలు, కర్మకాండలు** 3. తత్వ శాస్త్రం 4. ఆర్యుల చరిత్ర

### ఖాళీలను పూరించండి

1. సింధు నాగరికత కాలంలో ప్రధాన స్త్రీ దేవత **అమ్మ తల్లి**.
2. తొలి ఆర్యులు ప్రధానంగా **సింధూ నది** తీరాలలో నివసించేవారు.
3. ఆర్యులు కాలంనాటి ప్రధాన మత గ్రంథాలను **వేదాలు** అంటారు.

His.History.Harappa.

### ఏక పద సమాధాన ప్రశ్నలు

1. మృతుల దిబ్బ అని ఏ నగరాన్ని పిలుస్తారు.
   **మొహంజదారో**
2. సింధు నాగరికతకు చెందిన ఓడరేవు నగరం ఏది?
   **లోథాల్**
3. వేదాలలో అతి ప్రాచీన వేదం ఏది?
   **ఋగ్వేదం**

**2. Marks**

**1 హరప్పా మురుగునీటి వ్యవస్థ**

హరప్పా నాగరికత నగర ప్రత్యేకత మురుగునీటి కాలవ నిర్మాణం. ఈ మురుగునీటి కాలువల గోట్టాల మధ్యలో రంధ్రాలు ఉండేవి వీటిని శుభ్రం చేయడానికి అక్కడక్కడ ఇటుకతో లేదా రాయితో మూతలను ఏర్పాటు చేసేవారు.

**2 మహాస్నానవాటిక**

మొహంజదారోలో అత్యంత ముఖ్యమైన ప్రజోపయోగ ప్రదేశం మహాస్నానవాటిక. ఇది నాలుగు వైపులా నడకదారి కలిగిన పెద్ద దీర్ఘ చతురస్రాకార కొలను. స్నానవాటికలోకి వెళ్లడానికి ఉత్తరం మరియు దక్షిణం వైపున మెట్లు ఉన్నాయి.

**3 ముద్రికలు**

హరప్పా ప్రజలు వివిధ రకాలైన ముద్రికలు వాడేవారు. సుమారు 2000 ముద్రికలు వివిధ ప్రాంతాల్లో లభించాయి బహుశా ఈ ముద్రికలను వ్యాపారానికి ఉపయోగించి ఉంటారు.

**4 వేదాలు**

వేదం అనగా గొప్ప జ్ఞానం అని అర్థం వేదాలు నాలుగు అవి, 1. ఋగ్వేదం, 2. సామవేదం, 3. యజుర్వేదం, 4. అధర్వణ వేదం

**5 దర్శనాలు**

దర్శనాలు ఆరు 1 న్యాయ, 2 వైశేషిక, 3 సాంఖ్య, 4 యోగా, 5 పూర్వ మీమాంస, 6 ఉత్తర మీమాంస.

**4 Marks**

**1. హరప్పా లిపి**

1. మెసపటోమియా, ఈజిప్ట్ నాగరికతా వాసుల మాదిరిగానే హరప్పా నాగరికతా వాసులకు లిపి ఉంది.
2. హరప్పా లిపిని తొలిసారి 1853 లో గుర్తించగా, 1923 నాటికి పూర్తిలిపిని కనుగొన్నారు.
3. చరిత్రకారులు 375 నుండి 400 అక్షరాలు గుర్తించారు. ఇవి సంఖ్యలు కాదు - చిత్రాలు మరియు సాంకేతిక గుర్తులు.
4. ఈ లిపి కుడి నుండి ఎడమకు, కొన్ని ముద్రికలలో ఎడమ నుండి కుడికి వ్రాయబడింది.
5. ఈ హరప్పాలిపి ద్రవిడలిపి అని, ప్రోటోలిపి అని, సంస్కృతం అని సుమేరియన్ లిపి అని, అనేక అభిప్రాయలు కలవు. ఈ లిపిని పూర్తిగా చదవలేకపోవడం వల్ల హరప్పా వారు సాహిత్యానికి చేసిన సేవను తెలుసుకోలేకపోతున్నాము.

His.History.Harappa.

**2. హరప్పా నాగరికత మత విశ్వాసాలు, ఆచారాల గురించి తెలపండి?**

1 హరప్పా కాలం నాటి మత విశ్వాసాలు ఆచారాలు తెలుసుకొనేందుకు ఆ కాలంలో లభ్యమైన ముద్రి కలు, టెర్రకోట బొమ్మలు ఉపయోగపడుతున్నాయి.
2. ప్రధాన స్త్రీ దేవత అమ్మ తల్లి. ప్రధాన పురుషదేవత పశుపతి.
3 ఈ కాలంలో లింగ ఆరాధన ప్రభలంగా ఉండేది.
4 హరప్పా ప్రజలు చెట్లను, జంతువులను కూడా పూజించేవారు.
5 హరప్పా కాలం నాటి ప్రజలు అగ్నిని పూజించినట్లుగా తెలిపే ఆధారాలు కాలిబంగన్,లోథాల్ లభించాయి.

**3. ఆశ్రమ విధానం గురించి వివరించండి.**

మలివేద కాలం లో ఆశ్రమ పద్ధతి అమల్లోకి వచ్చింది. వంద సంవత్సరాల జీవన కాలాన్ని 25 సంవత్సరాలు ఉన్న
నాలుగు భాగాలుగా విభజించి, ఆయా భాగాల్లో ఆచరించాల్సిన బాధ్యతలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఆశ్రమ ధర్మాలు:-

1. బ్రహ్మ చర్య: - 1- 25 సంవత్సరాల వరకు విద్యార్థిదశ

2. గృహస్థ: - 25-50 సంవత్సరాలు - కుటుంబ భాధ్యత

3. వానప్రస్థ: - 50 - 75 సంవత్సరాలు తపస్సు లో నిమగ్నం

4. సన్యాస: - 75 సంవత్సరాల పైన సంచార జీవనం.

**8 Marks**

**1. హరప్పా నాగరికత నగర ప్రణాళిక గురించి తెలపండి.**

హరప్పా నాగరికత ప్రపంచంలోని అత్యంత ప్రాచీన, ప్రణాళికాబద్ధమైన పట్టణ నాగరికత. నగర నిర్మాణంలో హరప్పా ప్రజలు శాస్త్రీయ విధానాలను అనుసరించారు.

1. <u>కోట మరియు దిగువ నగరం</u>

ప్రతి నగరం ఎత్తైన కోట (Citadel), దిగువ నివాస ప్రాంతం (Lower Town) గా రెండు భాగాలుగా ఉండేది.

2. <u>వీధుల నిర్మాణం</u>

వీధులను ఉత్తర–దక్షిణ, తూర్పు–పడమర దిశల్లో నిటారుగా నిర్మించి, గ్రిడ్ పద్ధతిని అనుసరించారు.

3. <u>గృహ నిర్మాణం</u>

ఇళ్లను కాల్చిన ఇటుకలతో నిర్మించారు. చాలా ఇళ్లలో స్నానాల గది, బావి, ప్రాంగణం ఉండేవి.

4. <u>మురుగునీటి పారుదల</u>

ప్రతి ఇంటి మురుగునీరు చిన్న కాలువల ద్వారా ప్రధాన కాలువల్లోకి చేరేలా అద్భుతమైన పారుదల వ్యవస్థ ఏర్పాటు చేశారు.

5. <u>ప్రజా భవనాలు</u>

మొహెంజోదారోలో గొప్ప స్నానగృహం (Great Bath), హరప్పాలో ధాన్యాగారాలు (Granaries) నిర్మించారు.

ముగింపు:

ప్రణాళికాబద్ధ వీధులు, ప్రామాణిక ఇటుకల నిర్మాణం, మురుగునీటి పారుదల వ్యవస్థ, ప్రజా భవనాలు హరప్పా ప్రజల ఉన్నత నగర నిర్మాణ నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. అందువల్ల హరప్పా నాగరికతను ప్రపంచంలోని అత్యుత్తమ ప్రణాళికాబద్ధ పట్టణ నాగరికతగా గుర్తించారు.

HIs.History.Harappa.

**2. ఋగ్వేద సంస్కృతి గురించి క్లుప్తంగా వివరించండి.**

ఋగ్వేద సంస్కృతి వైదిక యుగంలోని తొలి దశ. ఈ కాలంలో ఆర్యులు ప్రధానంగా సప్తసింధు ప్రాంతంలో నివసించారు. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత జీవితానికి సంబంధించిన వివరాలు ప్రధానంగా **ఋగ్వేదం** ద్వారా తెలుస్తాయి.

1. <u>రాజకీయ వ్యవస్థ</u>

- రాజు రాజ్యానికి అధిపతి.

- **సభ**, **సమితి** అనే ప్రజాసంస్థలు రాజుకు సలహాలు ఇచ్చేవి.
- గ్రామానికి **గ్రామణి** అధిపతిగా ఉండేవాడు.

2. ఆర్థిక జీవితం

- పశుపోషణ ప్రధాన వృత్తి.
- వ్యవసాయం కూడా చేసేవారు.
- గోవులను సంపదకు చిహ్నంగా భావించేవారు.

3. సామాజిక జీవితం

- కుటుంబం సమాజానికి మూలాధారం.
- తండ్రి కుటుంబ పెద్ద.
- స్త్రీలకు గౌరవస్థానం ఉండేది; విద్యాభ్యాసం, యజ్ఞాలలో పాల్గొనే అవకాశం ఉండేది.
- వర్ణ వ్యవస్థ ప్రారంభ దశలో వృత్తి ఆధారంగా ఉండేది.

4. మత జీవితం

- ప్రకృతి దేవతలను ఆరాధించేవారు.
- ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, సూర్యుడు, వాయువు ప్రధాన దేవతలు.
- యజ్ఞాలు, ప్రార్థనలు ముఖ్యమైన మతాచారాలు.

ముగింపు

ఋగ్వేద సంస్కృతి భారతీయ నాగరికతకు పునాది వేసింది. రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత రంగాలలో ఏర్పడిన సంప్రదాయాలు తరువాతి భారతీయ సంస్కృతిపై గణనీయమైన ప్రభావం చూపాయి.

His.History.Harappa.